
5992


THERE IS NO RELIGION HIGHER THAN TRUTH




సంపుటము 49 | జూన్ 1958 | సంచిక 9

ప్రధానకార్యాలయము – గుడివాడ.

సర్కారుజిల్లాల సమ్మేళనము





దివ్యజ్ఞాన సమాజము

ఈ సమాజమునకు [illegible] మూడు.

1. మానవులలో జాతిమత [illegible] సౌభ్రాతృత్వము సంఘటింప చేయుట.

2. అన్ని మతములు, తత్వములు, శాస్త్రములు మొదలగు [illegible] ప్రోత్సహించుట.

3. [illegible] ప్రకృతి తత్వములను మనుజులలో నిగూఢముగానుండు శక్తి విశేషములను పరిశోధన చేయుచుండుట.

[illegible]

చందా సభ్యులుగ చేరగోరువారు

ఆంధ్రదేశ[illegible], దివ్యజ్ఞానసమాజమునకు, గుడివాడకు వ్రాసిన వివరములు తెలుసుకొనవచ్చును.

దివ్యజ్ఞాన దీపిక

సంపుటము 49 జూన్ 1958 సంచిక 9

ఆంధ్ర దివ్యజ్ఞాన సమాజ అధ్యయన సప్తాహము

గుడివాడ

స్వాగత కుసుమాంజలి

1

ఎంతటి సుప్రభాతమిది! యింతటి పెద్దలు భక్తులున్ ఘన
స్వాంతులు బ్రహ్మసూత్రముల భాష్యము నధ్యయనంబొనర్ప నీ
ప్రాంతముకేగుదెంచి, కడు భక్తినిశాంతము చేతబూని వి
శ్రాంతిగ కూరుచున్న గుణరమ్యుల కియ్యవె స్వాగతాంజలుల్॥

2

పావనమయ్యె మత్పురము పండెమనీయము పుణ్యరాశి మ
జ్జీవితమెల్ల సార్థకత చెందెను మానవసేవకోసమై
జీవితముల్ సమర్పణము చేసిన ధన్యులగాక చేత స
త్తావులుజిమ్ము నాత్మకవితా కుసుమాంజలు లందుకొంటిరే

3

సుదినము! సుప్రభాతము వసుంధరయందున కోటిజన్మ లం
దొదవిన పుణ్యముండినగాని సాకొనగోరును బ్రహ్మవిద్య ని
య్యాదమున బ్రహ్మసూత్రములయందలి తత్త్వమెఱుంగగగోరు మీ
వదనము బ్రహ్మతేజమున భాసిలుచుండె నిదెంతభాగ్యమో!

4

పారముముట్ట ప్రా చదువు పాఠము చెప్పగజాలి నట్టి ధీ
పారుడు సూత్రభాష్యములు శాస్త్రము లెల్లను నేర్చు ప్రౌఢవి
ద్యారమణుండు లంక హిమధాముడు శ్రీనరసింహశాస్త్రి సొం
పారగ భాష్యమున్ నుడువు భవ్యమనస్కులు ఆలకింపరే॥

సరసోదారులు నవ్యదివ్యకవితాసాహిత్య సౌహిత్య భా
స్వర తేజో విభవాభిరాములు సభాస్తారుల్ సుఖాసీనులై
[illegible]క్రమమందు భాష్యము వచింపన్ గోరుచున్నారు నుం
దె[illegible]ధార మనోహరామృతము నాద్యత్త్వేతి వర్ణింపుమా!!

"కవిరాజ" కాకాని నరసింహారావు,

gu Institute Library
Acc. No. ....
Hyderabad-27

ఆంధ్రసర్వార్సు ఫెడరేషను
కార్యదర్శి ఉత్తరము

ఏప్రిలు నెలలో చర్చకునిర్ణయించుకొనిన విషయమును తెలుగులిపిని, మార్చి కొందరు సభ్యులు తమ యభిప్రాయములు తెలిపిరి.

1. హింది దేశభాషకానున్నది. ఆ లిపి మనము నేర్చుకొనవలసియున్నది. దీనినే తెలుగునకుకూడ ఉపయోగించుకొనవచ్చును. రెండు లిపులు నేర్చుకొను భారము తగ్గును. లిపి మారినమాత్రాన భాష మారదు.

2. మహారాష్ట్రమునకుకూడ ఇదే లిపి, సంస్కృతభాషా పుస్తకములెక్కువగ ఈ లిపి లోనే యున్నవి.

3. పూర్వపు తెలుగు శాసనముల అక్షరములను ఇప్పుడు గుర్తింపలేము, చదువలేము. తెలుగు లిపి మారుచువచ్చినది. ఇప్పుడు మారినను ఇట్లు మార్చవచ్చును.

4. ఎ, ఒ ౘ, ౙ, ఱ అక్షరములు నాగర లిపిలో లేవు.

5. తెనుగు అక్షరములే సుందరముగ అందముగ ఉండును.

6. ఇప్పుడు తెలుగునకు బదులుగ దీనిని పెట్టుట కష్టము. ఈ లిపిలో అచ్చయిన పుస్తకము లిన్నియుండగ లిపి మార్చుట ఆర్థిక నష్టము.

* * *

ముందు నెలలకు చర్చవిషయము: మన జనరల్ సెక్రటరి, రోహిత్ మెహతగారు "కీ-లాడ్జి"లకు ఒక ప్రణాళిక నిచ్చిరి. దుఃఖముయొక్క రహస్యమును దాని వివిధాంగములలో, విమర్శనచేయుట సూచించిరి. ఆ విషయమునే అన్ని లాడ్జిలు గైకొనవచ్చును. "కీలాడ్జి ప్రణాళికలో మొదటిసంవత్సరమున కంటకు ఇదేవిషయము.

* * *

జన్మమే దుఃఖమందురు, నేను పాపిని, పాపములలో పుట్టితిని ... అను కొందరు, ఎంతవరకు నిజము, దుఃఖమునకు కారణ మెవ్వరు? వివిధమతములు ఏమనును? సర్వాయిలలో ఎన్నిరకముల బాధలు? ఆధ్యాత్మికము, ఆధిభౌతికము ... ... వ్యక్తిగతము, సంఘదుఃఖము, జనాంగమునకు బాధ, జాతికిబాధ, ... ఏకర్మవలన? సంచితప్రారబ్ధ ఆగామికర్మలు, నివారణోపాయములు. వివిధమతములు సూచించునవి, దివ్యజ్ఞానమువలన బోధపడినది ... ... ఇదియొక సూచనమాత్రము. సభ్యులు తమకు తోచినవాటిని విషయమును విభజనచేసి, ఆలోచనచేసి, తర్కించి, ఆయావిషయము లనుగూర్చి వ్రాసిన పుస్తకములను జదివి వాని సత్యాసత్యములను పరిశీలన చేయవచ్చును.

శ్రీనివాసరావు.



ఓం

బ్రహ్మసూత్ర భాష్యసారము

[శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీస్వామి, గాయత్రీపీఠం]

మచిలీపట్టణం

బ్రహ్మసూత్రములు అను గ్రంథమును శ్రీమన్నారాయణావతార పురుషులగు శ్రీవేదవ్యాసులు లేక శ్రీబాదరాయణులు అనువారు రచించిరి. గ్రంథకర్తయొక్క నామమునుబట్టి బాదరాయణ సూత్రములు, లేక, వ్యాససూత్రములు అనియును ఈ గ్రంథమునకు నామముకలదు. బ్రహ్మనుగురించి బోధించునుగాన, బ్రహ్మసూత్రములు అని ఈగ్రంథమునకు ప్రఖ్యాతనామము. ఇంకను ఈగ్రంథమునకు, వేదాంతదర్శనమనియు, ఉత్తర మీమాంసా దర్శనమనియు గూడ నామముకలదు. దర్శనమనగా, మోక్షముయొక్క స్వరూపమును, దానికి సాధనములను తెలియజేయు శాస్త్రము. ఇట్టి దర్శనములు పన్నెండుకలవు. వానిలో నారు నాస్తిక దర్శనములు. అవి చార్వాక, జైన, బౌద్ధదర్శనములు. బౌద్ధదర్శనము వైభాషిక, సౌత్రాంతిక, యోగాచార్య, మాధ్యమికములను నాలుగుభాగములు కలదియగుటచేత ఈనాలుగును, చార్వాక జైనములు రెండునుకలసి ఆరుదర్శనములు. ఈదర్శనములు వేదప్రామాణ్యమును అంగీకరింపకపోవుటచేత నాస్తికదర్శనములు అని పేర్కొనబడినవి. ఆస్తిక దర్శనములు ఆరు. అవి న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, పూర్వమీమాంసా, ఉత్తరమీమాంసా దర్శనములు. ఇవన్నియు వేదప్రామాణ్యమును అంగీకరించుటచేత ఆస్తిక దర్శనములని పేర్కొనబడుచున్నవి. ఈ 12 దర్శనములలోను ఉత్తరమీమాంసా దర్శనము అనునది మూర్ధన్యస్థాన మలంకరించుచున్నది. ఉత్తరమీమాంసా దర్శనము

అనగా వేదములోని ఉత్తరభాగమైన ఉపనిషత్తులనుగురించి మీమాంస లేక విచారణ చేయు శాస్త్రము. వేదములోని పూర్వభాగమును అనగా కర్మకాండమును గురించి విచారణచేయు శాస్త్రము పూర్వమీమాంసా దర్శనము ఉత్తరమీమాంసా దర్శనమునకే వేదాంతదర్శనమని పేరు. వేదములోని అంతిమభాగము ఉపనిషత్తులుగనుక, ఆ ఉపనిషత్తుల తత్త్వమునుగురించి విచారణచేయు శాస్త్రము వేదాంత, మీమాంసా. ఉపనిషత్తులలోని విషయము బ్రహ్మగనుక ఈశాస్త్రమే బ్రహ్మసూత్రములను పేరుతో విరాజిల్లుచున్నది. ఈఉత్తర మీమాంసా శాస్త్రములో మిగిలిన పదునొకండు దర్శనములను విచారింపబడి ఖండింపబడినవి అందుచేత ఈదర్శనము అన్నిదర్శనములలో ఉత్తమమైనదియు, సంపూర్ణమైనదియునై మూర్ధన్యస్థానమునలంకరించుచున్నది. మిగతా దర్శనకర్తలందరును గొప్పవారే అయినను వారిందరును జగత్కారణమును గురించియు, జీవస్వరూపమును గురించియు, సృష్టినిగురించియు, మోక్షమును గురించియు, విచారణచేయుటలో తత్త్వమును సంపూర్ణముగా విచారణచేయక ఏకదేశమును గ్రహించి దానినే సంపూర్ణతత్త్వముగ ప్రకటించి యుండుటచేత బాదరాయణులవారు ఆయా దర్శనములన్నింటిని శ్రుతిప్రమాణముచేతను, యుక్తిచేతను, మహాపురుషుల అనుభవములచేతను ఖండించి ఉపనిషత్తుల తత్త్వమైన అద్వైత సిద్ధాంతమును పరమతత్త్వముగా తమ బ్రహ్మసూత్రములలో స్థాపనచేసిరి. ఆసూత్రములకుగూడ కొందరు, అపార్థములనుచేయగా, పరమేశ్వరావతారపురుషులగు జగద్గురు శ్రీశంకరభగవత్పాదులు 'శారీరక మీమాంసా' యను పేరుతో నొక అద్వితీయమైన భాష్యమును రచించి బ్రహ్మసూత్రముల సిద్ధాంతము అద్వైతమేయని స్థాపించిరి. ఆభాష్యము సుప్రసన్నమై, గంభీరమై, ప్రతిపర్వ రసభరితమునై విరాజిల్లుచూ ప్రపంచములోని మేధావులందరి ప్రశంసను బడసియున్నది. సూత్రకర్తయైన వేదవ్యాసులచేతగూడ ఏడుదినముల వాక్యార్థానంతరము తమ బ్రహ్మసూత్రములకు సరియైన భాష్యమిదియేయని ప్రశంసింపబడి ఆచంద్రతారకము జీవుల తరింపచేయు లోకములో విరాజిల్లులాగున అనుగ్రహింపబడిన అమూల్యగ్రంథరాజ మీశాంకరభాష్యము. ఈభాష్యముమీద అనేక వ్యాఖ్యానములు, ఆవ్యాఖ్యానములమీద తిరిగి వ్యాఖ్యానములు వ్రాయబడి ఈ శాంకరభాష్యము అనేక పండితోత్తములచేత విశదీకరింపబడినది. ఈసూత్రభాష్యము, సంస్కృత భాషాజ్ఞానములేని వారికి తెలియుట కష్టముగనుక అట్టి నుద్దేశ్యముతో నీ బ్రహ్మసూత్ర భాష్యసారము ఆంధ్రభాషలో రచింపనైనది.

ఈ వేదాంత దర్శనములో 555 సూత్రములున్నవి. సూత్రమనగా దారముఅని ఒకఅర్థము. అనేక పుష్పములను దారముతో కూర్చినయెడల ఒకహారమగును. బ్రహ్మనుగురించి ఉపదేశించు అనేక ఉపనిషత్తులలోని వాక్యములు ఈగ్రంథరాజమను దారముతో కూర్చబడినవి. సూత్రమనగా అల్పాక్షరములతో గంభీరమైన సిద్ధాంతమును లేక తత్త్వమును తెలియపర్చునది అనియును మరియొక అర్థము. ఈ 555 సూత్రములద్వారా 192 ఆధ్యాత్మిక విషయములు ఈగ్రంథరాజములో చర్చింపబడి

సిద్ధాంతీకరింపబడినవి. ఈ 192 విషయములను 192 అధికరణములని పేర్కొనబడినవి. ఇంకను ఈదర్శనము 4 అధ్యాయములుగ విభజింపబడినది. ప్రతి అధ్యాయము తిరిగి 4 పాదములుగ విభజింపబడుటచేత 16 పాదములు గలవు. ఈ 4 అధ్యాయములకును, 16 పాదములకును, 192 అధికరణములకును, 555 సూత్రములకును చక్కని యుక్తియుక్తమగు పరస్పర సంబంధము కలదు. మొదటి అధ్యాయమునకు సమన్వయాధ్యాయమని పేరు. దీనిలో ఉపనిషత్తులలో బ్రహ్మనుగురించి పరస్పరభిన్న భావములుగలవిగ గన్పడు వాక్యములన్నియు విచారింపబడి అవన్నియు నిర్గుణ బ్రహ్మమునే బోధించునవి చక్కగ సమన్వయము చేయబడుటచేత దీనికి సమన్వయాధ్యాయమని పేరు సార్థకమైనది. ఇకను రెండవ అధ్యాయములో ఇట్టి సమన్వితమైన సిద్ధాంతముమీద ఇతర పదునొకండు దర్శనముల వారునుతనతరాలను చేయు ఆక్షేపణలు ఉదాహరింపబడి అవన్నియు శ్రుతిప్రమాణముచేతను, యుక్తిచేతనుకూడ ఖండింపబడుటచేత ఈ అధ్యాయమునకు విరోధ పరిహారాధ్యాయము అని పేరు. కోర్టులలో వాది ప్రతివాదుల మధ్య ఒక తగాదా విచారణకు వచ్చినపుడు వాదియైనవాడు, తనవాదనకు అనుకూలముగ దస్తావేజులను దాఖలుచేసికొని వానినన్నింటిని సమన్వయముచేసి తనవాదన సరియైనది అని రుజువుచేయుటేకాక, ప్రతివాది, తనవాదనకు విరుద్ధముగ గన్పరుచు వివిధ ఆక్షేపణలనుకూడ ఖండించి, తనవాదనను నిలుపకొనవలసి యున్నదికదా. అటులనే మొదటిరెండు అధ్యాయములలోను, ఉపనిషత్తులన్నియు నిర్గుణమైన బ్రహ్మను వ్యక్తముచేయు అద్వైతసిద్ధాంతమునే బోధించుచున్నవనియు, అట్టి సిద్ధాంతమునకు విరుద్ధముగా బోధించు ఇతర 11 దర్శనములను శ్రుతిప్రమాణమునకుగాని, యుక్తికిగాని నిలువకపోవుటచేత అపసిద్ధాంతములనియు నిర్ధారణ చేయబడినది. ఇకను మూడవ అధ్యాయములో మోక్షమునకు సాధనములు విచారించబడి యుండుటచేత దీనికి సాధనాధ్యాయమనియు, నాల్గవ అధ్యాయములో ఫలము లేక మోక్షమునుగురించి విచారణ చేయబడుటచేత ఫలాధ్యాయమనియు, పేర్లుగలవు. ఇట్లు ఈ బ్రహ్మసూత్ర దర్శనములో ఉపనిషత్తులన్నియు అద్వైత సిద్ధాంతమునే బోధించుచున్నవని సంపూర్ణముగ విచారణ చేయబడి నిర్ధారణ చేయబడినది.

వ్యాస తాత్పర్యమేమి?

ఈ బ్రహ్మసూత్రముల సిద్ధాంతము శ్రీశంకరభాష్యము ప్రకారము అద్వైతమే అయినను, శ్రీఆదిశంకరుల తరువాత అవతరించిన రామానుజ మధ్వాచార్యాది యితర మతాచార్యులు బ్రహ్మసూత్రములు అద్వైతమును బోధించుట లేదనియు, విశిష్టాద్వైతమునో, ద్వైతమునో బోధించుచున్నవనియు తమతమ భాష్యములలో వ్రాసియున్నారు. ఏమతమునకు చెందినవారు ఆమతము గొప్పది అని నమ్ముట సహజమేకదా, అయినచో బ్రహ్మసూత్రములను రచించిన వేదవ్యాసులవారి యభిప్రాయమేమి? - అద్వైతమా, విశిష్టాద్వైతమా, ద్వైతమా? దీనికి జవాబు నిష్పక్షపాతమైనట్టి ప్రాచీన దర్శన కర్తల

హాత్మ్యాములవల్లను, వేదవ్యాసులచే రచింపబడిన ఇతరగ్రంథముల వల్లను, స్పష్టపడ లేదు. ఈవిషయమును తెల్పుటకు నాల్గుపద్ధతులున్నవి. అవేమనగా :—

(1) ఆస్తిక దర్శనములగు న్యాయవైశేషిక సాంఖ్యయోగ పూర్వోత్తర మీమాంసలను సారింటిలో, వ్యాసులవారిచే రచింపబడిన ఉత్తరమీమాంస లేక బ్రహ్మసూత్ర దర్శనముకాక మిగతా అయిదింటి కర్తలగు కపిల కాణాదాదులు తమ తమ గ్రంథములలో వేదాంతము అనగా అద్వైతము అని వారందరు ఏకగ్రీవముగా గ్రహించి దానిని ఖండించిరి. వ్యాసులవారు తమ వేదాంత దర్శనము అను బ్రహ్మ సూత్రములలో ఆ అయిదు దర్శన కర్తల మతములను వారివారి ఆక్షేపములను ఖండించి ఆయా మతకర్తలచేత ఖండింపబడిన మతమును తిరిగి స్థాపించినారు. ప్రపంచ ములోని మతములన్నియు (1) అద్వైతము (2) ద్వైతము. అను రెండుగమాత్రమే విభజింపబడ తగియున్నవి. విశిష్టాద్వైతముకూడ ద్వైతములోనికే వచ్చును. అద్వైత మతము ఒక్కటే జగత్తును మిథ్యయని బోధించుచున్నది. ప్రపంచములోని మిగతా మతములన్నియు జగత్తు సత్యమని బోధించును. అద్వైతమొక్కటే జీవబ్రహ్మల కభేదమును చెప్పుచున్నది. మిగతావన్నియు జీవబ్రహ్మల భేదమును జీవనానాత్వ మును చెప్పుచున్నవి. ఇట్టి పరిస్థితులలో వేదాంత మతము లేక ఉపనిషన్మతము మధ్వ రామానుజాదులు చెప్పినట్లుగ ద్వైతమే అయినయెడల కపిలకాణాదాది దర్శనకర్తల మతముకూడ ద్వైతమేకనుక వారు దానిని ఖండింప నవసరమేలేదు. కాని వారందరు వేదాంతమతము అద్వైతమని స్పష్టీకరించి దానిని ఖండించియున్నారు. ఆఖండనను వ్యాసులవారు తమ వేదాంత దర్శనములో ఖండించి, వారలచే ఖండింపబడిన మత మునే స్థిరపరచినారు. కనుక ఆ స్థిరపర్చబడిన మతము అద్వైతమేఅయి యుండవలెను కదా. దీనినిబట్టి బ్రహ్మసూత్రములు అద్వైత సిద్ధాంతమునే బోధించుచున్నవని తెలు చున్నది కనుక వ్యాసతాత్పర్యము అద్వైతమే. ఇంకను, వేదాంతమనగా అద్వైతమే కాని అన్యము కాదనిన్ని తేలినది. కపిలకాణాదాదుల సాక్ష్యమువల్ల ద్వైతవేదాం తము, విశిష్టాద్వైత వేదాంతముఅను శబ్దములే అసందర్భపు శబ్దముల నిన్నిధ్రువ పడు చున్నది — ఎటులనగా—వారిదృష్టిలో వేదాంతమనగా 'అద్వైతమేకాని వేరుకాదు కనుక ఇదిఒక నిర్ణాయక పద్ధతి.

(2) ఈసూత్రములు రచించిన వేదవ్యాసులవారు అష్టాదశ పురాణములను, మహాభారతమునుగూడ రచించి యుండుటచేతను, ఆ పురాణములన్నింటిలోను, మహా భారతములోను కంఠోక్తిగా అద్వైత సిద్ధాంతమునే అనేక ప్రదేశములలో బోధించి యుండుటచేతను, అట్టి పురాణాదుల కర్తయగు వ్యాసులవారు బ్రహ్మసూత్రములను గూడ అద్వైత పరముగనే రచించియుండ వలెనుగాని అన్యథా వ్రాసియుండరు. కనుక ఈవిధముగను వ్యాసతాత్పర్య మద్వైతమేగదా.

(3) ఇంకను వ్యాసులవారు ఈ బ్రహ్మసూత్రములను ఉపనిషత్తుల సారముగ రచించియున్నారు. ఉపనిషత్తులలోని సిద్ధాంతము అద్వైతమేఅని పాశ్చాత్య మేధావు

లగు కోల్‌బ్రూక్, మాక్సుముల్లరు, డ్యూసెన్, థీబోగఫ్, విసెన్‌బర్గ్, శేకల్, జాన్‌స్టన్, గ్వానస్, వుడ్రాఫ్, పెస్సెన్, రోనాల్డ్‌నే మున్నగువారందరు నిష్పక్షపాతముగను, ఏకగ్రీవముగను సాక్ష్యమిచ్చియున్నారు. వారెవరు మనదేశపు మతములోని వారుకారు కనుక వారియభిప్రాయము చాల విలువకలది. ఇంకను నిష్పక్షపాతబుద్ధితో చూచినయెడల మనకును ఉపనిషత్సిద్ధాంతము, మహావాక్యములబోధ, అద్వైతమేయని స్పష్టపడగలదు. అట్టి ఉపనిషత్తుల సారముగ వ్రాయబడిన బ్రహ్మసూత్రములు అద్వైత బోధకములే యగునుగాని అన్యథా కానేరవుకదా! ఈప్రకారమున్ను వ్యాస తాత్పర్య మద్వైతమేయని తేలుచున్నది.

(4) ఇక నాల్గవపద్ధతి — సూత్రముల విచారణ (Internal evidence). పై మూడుపద్ధతులలో సూత్రములను బహిర్వ్యాప్తమైన విచారణ (external evidence) మీద సిద్ధాంతీకరింపబడినది. ఇప్పుడు సూత్రముల విచారణ మీదనే బ్రహ్మసూత్రదర్శనము అద్వైతమును బోధించునని విశదీకరింపబడును. బ్రహ్మ సూత్రములను పరిశీలించుటకు పూర్వము ఇంకొక విషయమును గ్రహింపవలసి యున్నది. అద్వైతసిద్ధాంతము ప్రకారము పారమార్థిక సత్తా, వ్యావహారిక సత్తా, ప్రాతిభాసిక సత్తా యని సత్యము మూడురకములుగ అధికారి భేదము ననుసరించి బోధింపబడినది. రజ్జుసర్పాదులు స్వప్నములు ప్రాతిభాసిక సత్యములు; అనగా వాని భావమున్నంతకాలము సత్యములే. స్వప్నమున్నంతవరకు స్వప్నము సత్యమేకదా. ఇకను ఈపని దృశ్యమానమగు ప్రపంచము వ్యావహారిక సత్యము; అనగా బ్రహ్మజ్ఞానము కలుగువరకు మాత్రమే సత్యము. బ్రహ్మమన్ననో పారమార్థిక సత్యము — అనగా భూతభవిష్యద్వర్తమానములను మూడు కాలములలోను ఎప్పుడును ఎట్టిమార్పులు చెందకుండా ఒకేతీరున నిర్వికారముగ నుండు సత్యము. విశిష్టాద్వైతులు ద్వైతులు జగత్తు సత్యమని చెప్పు సిద్ధాంతము అద్వైతుల వ్యావహారిక సత్యములోనికి వచ్చును. కనుక వారు చెప్పునది అద్వైతులకు విరుద్ధము కాదు. మందమధ్యమాధికారులకు వ్యావహారిక సత్యత్వము బోధింపబడినది. ఉత్తమాధికారులకు జగత్తుయొక్క మిథ్యాత్వము, జీవబ్రహ్మల కభేదము, బ్రహ్మముయొక్క నిర్గుణనిరాకార పారమార్థిక సత్యత్వము బోధింపబడినది. అద్వైతులదృష్టిలో అధికారి భేదము ననుసరించి ప్రపంచములోని మతములన్నియు గ్రాహ్యములే. వారికేమతమువారితోను విరోధము లేదు. శంకరభగవత్పాదుల వారే అప్పటి అన్ని మతములను ఖండించి అద్వైతమును స్థాపించి అద్వైతము ఉత్తమాధికారులకు తప్ప ఇతరులకు బోధపడుట కష్టమను తలంపుతో నట్టివారిని కూడ తరింపచేయువలెనని షణ్మతములను స్థాపించి సగుణమున్ను బోధించినారు. సగుణమూర్తులమీద ననేకస్తోత్రములు రచించి భక్తిప్రబోధము గావించినారు. ఇతరమతస్థులకు అద్వైతముపట్ల విరోధభావముండవచ్చును గాని అద్వైతులకు ఇతర మతస్థులకు విరోధభావముండవచ్చును గాని అద్వైతులకు ఇతరమతస్థుల పట్ల విరోధభావముండుట కవకాశమేలేదు. అధికారభేదముతో సన్ని మతములు

సమన్వయమై గ్రాహ్యములేయగునది యొక లౌకిక దృష్టాంతముతో వివరింపబడును: సూర్యుడు భూమిచుట్టు తిరుగుచున్నాడా; లేక భూమి సూర్యుని చుట్టు తిరుగుచున్నదా అను విషయమై యొక విద్యార్థికి ఉపాధ్యాయుడు బోధచేయవలసి వచ్చినపుడు ఆ ఉపాధ్యాయుడు పదార్థవిజ్ఞానశాస్త్రములో (science) బి. యె. ప్యాసు అయిన వాడగుటచేత అతనికి సూర్యుడు తిరుగుచున్నట్లు కనబడినను వాస్తవముగ తిరుగుట లేదనిన్ని, తిరుగనట్లు కనపడు భూమి సూర్యుని చుట్టు తిరుగుచున్న దనిన్ని తెలిసినప్పటికి అట్టి సిద్ధాంతమును చిన్నతరగతులలో చదువుచున్న బాలురకు బోధచేయక అందుకు భిన్నముగ సూర్యుడు తిరుగుచున్నాడనిన్ని భూమి తిరుగుటలేదనిన్ని ఎట్లు కంటికి కనపడుచున్నదో అటులనే బోధించును; ఎందుకనగా — ఆవిద్యార్థికి అసలు తత్వము చెప్పినచో అర్థము చేసికొని గ్రహించు శక్తి సామర్థ్యములు లేవు కనుక, యదార్థతత్వమునకు భిన్నముగనే బోధింపబడును, ఆ విద్యార్థియే కాలేజీ తరగతులలోనికి వచ్చిన తరువాత ఆ ఉపాధ్యాయుడే అతనికి అప్పుడు, తిరుగుచున్నట్లు కనపడు సూర్యుడు వాస్తవముగ తిరుగుటలేదనిన్ని, తిరుగనట్లు కనపడు భూమి తిరుగుచున్నదనిన్ని బోధించును, తత్వమెప్పుడు జనసామాన్యమునకు ప్రత్యక్షముగ కన్పడదు దానికి విరుద్ధముగను, అట్టివారికి దుర్గ్రాహ్యముగను నుండును. ప్రపంచము సత్యముగ జనసామాన్యమునకు కనపడుచున్నది, కనుక అట్టి మందమధ్యమాధికారులకు ద్వైతమనగా జగత్తు సత్యమనిన్ని జీవబ్రహ్మలు వేరుఅనిన్ని, జీవులు అనేకులనిన్ని ఇటులనే బోధింపవలెను. ఉత్తమాధికారులకు అద్వైతతత్వము బోధింపవలయును. రామానుజ మధ్వాచార్యులుకూడ మహాపురుషులై అద్వైతతత్త్వమును గ్రహించినవారయ్యును, చిన్నతరగతులలోని బాలురకు బోధచేయు ఆ ఉపాధ్యాయుని పగిది, ప్రపంచములో జనసామాన్యము నుద్ధరింపు తలంపుతో నట్టి ద్వైతబోధను చేసియున్నారు. అంతేకాని వారికి అద్వైతతత్వము తెలియక పోలేదు. ద్వైతమే అసలుతత్వమని తమగ్రంథములలో ఎందుకు వ్రాసినారనగా, అట్లు వ్రాసినగాని ఆ గ్రంథమునందు ప్రమాణబుద్ధి విశ్వాసము కలుగవు కనుక. ఇట్లు అధికారి భేదమునను సరించి అన్నిమతములు సమన్వితములై గ్రాహ్యములగుచున్నవి.

ఇకను బ్రహ్మసూత్రములను పరిశీలించుదము. (పశేషము)

ఆయువు + వేదము

పోతాప్రగడ శ్రీరామారావుగారు

ఆయువునుగురించి తెలుపునది ఆయుర్వేదము. జీవితమునకు ఆయువను శబ్దము పర్యాయపదము. శరీరము, ఇంద్రియములు, మనస్సు, ఆత్మ వీనియొక్క సంయోగమే ఆయువని చరకసంహిత నిర్వచించుచున్నది. జీవితములనుగురించి తెలుపుటయనగా

జీవితముయొక్క సుఖదుఃఖములనుగురించి హితాహితములనుగురించి ప్రమాణా ప్రమాణములనుగురించి చెప్పటయగును. ఆయుర్వేద శాస్త్రమునకు కేవలము ఆత్మతోగాని శక్తిరిక్తమైన శరీరముతోగాని ప్రశక్తిలేదు. సజీవమై చైతన్యవంతమైన శరీరమే అనగా జీవితమే ఆయుర్వేద శాస్త్రవస్తువు—.

2. వేదములు అపౌరుషేయములని ఆర్యుల సిద్ధాంతము. అట్టి వేదములనంతములు. సకల జ్ఞానరాశియు వేదమే. భూతకోటులకు ప్రధానమైన ఆయువునుగురించి చెప్పనది వేదము కాకపోవుటెట్లు! చతుర్వేదములలో ఆయుర్వేదము అథర్వణవేదాంతర్గతమయినదని చరక సంహిత చెప్పుచున్నది. అథర్వణవేదము స్వస్తి, అయన, బలి, మంగళ, హోమ, నియమ, ప్రాయశ్చిత్త, ఉపవాస, మంత్రాదిచికిత్సలను చెప్పును. అందువలన అది ఆయుర్వేదమునకు మూలమైయున్నది.

3. మానవులకును సకల భూతకోటులకును ప్రధానమైన ఆయువునకు రోగముల వలన విఘ్నములు కలుగుచున్నవి. మునులు తపస్సు మొదలగు సాధనములను నిర్విఘ్నముగ కొనసాగించుటకును సామాన్యమానవులు ధర్మార్థకామమోక్షము అను చతుర్విధ పురుషార్థములను పొందుటకును కూడ రోగములు ఆటంకములు కలుగజేయుచున్నవి. రోగ పీడితులను చూచి మహర్షుల హృదయము పరితపించినది. శోకముచే రామాయణశ్లోక ముద్భవించినట్లు భూతదయ ఆయుర్వేదాన్వేషణకు కారణభూతమైనది. ఆయుర్వేదము నిత్యమనియు అది బ్రహ్మ ప్రజాపతి కుపదేశించెననియు అతడు అశ్వినీదేవతలకు బోధించెననియు వా రింద్రునకు చెప్పిరనియు మునులచే నియుక్తుడయిన భారద్వాజుడు ఇంద్రునివలన నేర్చుకొనెననియు చరక సంహితయందు చెప్పబడినది. మహర్షులలో నొకడయిన ఆత్రేయమహర్షి తన శిష్యులకు బోధింప వారు తంత్రములు రచించిరి. అట్టి శిష్యులలో నొకరయిన అగ్నివేశుడు రచించిన తంత్రమే అగ్నివేశతంత్రము. అగ్నివేశాది తంత్రములను చరక మహర్షి సంస్కరించెననియు అందువలన చరక సంహితగా ప్రసిద్ధమయినదనియు భావప్రకాశయందు చెప్పబడినది. చరకుడు ఆదిశేషుని అవతారమనికూడ అందు చెప్పబడినది—

4. ఇంద్రునిచే పంపబడి ధన్వంతరి కాశీరాజుగా జన్మించెననియు అతనివద్ద ఆయుర్వేద విద్య నభ్యసించుటకు విశ్వామిత్రుడు తనకుమారులను పంపెననియు అందులో నొకడయిన సుశ్రుతుడు విద్యనేర్చుకుని శస్త్రవిద్యాప్రాధాన్యముగ సుశ్రుత సంహిత రచించెననియు చెప్పబడినది. చరక, సుశ్రుతములు రెండును ఆయుర్వేదమునకు ప్రమాణగ్రంథములే. చాలవరకు ఆయుర్వేద గ్రంథములు నశించినవని కొందరి అభిప్రాయము. కాలవాహినిలోబడి కొట్టుకొనిపోయినవి కాక మిగిలిన వానివలననైనను మనమాయుర్వేదమాత్రములు బాగుగ నేర్చుకొనవచ్చును.—

5. నేటి వైజ్ఞానిక యుగమందు పట్టి సాంప్రదాయమునకే విలువ నిచ్చుటరుదు. ఏశాస్త్రమైనను సహేతుకముగ నుండవలెనని ఆశింతురు. ఆయుర్వేదము బ్రహ్మనుండి మన తరముదాక వచ్చినదిగాన పూజింపదగినదన్నంత మాత్రమున పట్టి

వారికి తృప్తికలుగదు. కాని మహర్షులాయుర్వేదమును మనసార భూతదయచే లోక కల్యాణముకొరకై ప్రచారము చేసినప్పుడు వారాయుర్వేదము నెట్టి ఉన్నతశాస్త్రీయ దృక్పథముతో చూచిరో తెలుసుకొన్న నవీనులకుగూడ ఆశ్చర్యమును, ఆనందమును కలుగక మానదు.

6. ఆయుర్వేదము నిత్యమైనదట. ఒకడు ఒక కాలమందు క్రొత్తగా కల్పించినది కాదట. ఒకవ్యక్తిపైనను మూఢవిశ్వాసముపైనను ఆధారపడినది కాదట. అనాది నుండి ఆయువుగల భూతకోటులున్నవి. అట్టి ఆయువును ఆయువునుగురించి తెలుసు కొనువాడును, తెలిసికొనుటకు సాధనమైన తెలివియు పరంపరాదృష్టితో చూచిన నిత్యములుగ కనపడుచున్నవి. చికిత్సాద్రవ్యములు వానిగుణకర్మలు పంచభూతములు త్రిగుణములు ఇవి అన్నియు అనాదిసిద్ధములే; గురు, లఘు ఉష్ణ, శీత, స్నిగ్ధరూక్షాది లక్షణములు ద్రవ్యములకు స్వాభావికముగ సంసిద్ధమైన లక్షణములే. సమానమువలన వృద్ధియు విపరీతమువలన హ్రాసమునుకూడ సహజమే. నీటిలో నీరుపోసిన నీటికివృద్ధి. అగ్నిపై నీరుపోసిన అగ్నికిహాని ఇట్టి సహజ సూత్రములపైననే ఆయుర్వేద మాధార పడియున్నది "స్వాభావికం చాస్యలక్షణ మకృతకం" అని చరక సంహిత ఘోషించు చున్నది. ఆయుర్వేదము సహజ వైజ్ఞానిక సూత్రములపై ఆధారపడి యున్నదన్నమాట. ఆయుర్వేద విజ్ఞానమునకు ప్రకృతిపురుష విజ్ఞానము మూలము. ఇట్టి సశాస్త్రీయమైన పునాదిపై ఆయుర్వేద మనాదిగ నిలిచియున్నది. దానికి సాంప్రదాయము పోషకము మాత్రమే.

7. ఆయుర్వేదమున ప్రత్యక్షము అనుమానము శబ్దములేక ఆగమ ప్రమాణము. అను ముఖ్య ప్రమాణములు మూడును చెప్పబడినవి. ఉపమానముకూడ ప్రమాణముగ నుదహరింపబడినది. ఇందు ప్రత్యక్షానుమానములు నవీన వైజ్ఞానిక శాస్త్రజ్ఞు లంగీకరించి నవే. శబ్దము లేక ఆగమ ప్రమాణమును అట్టివారిలో చాలమంది ఒప్పుకొనరు అంత మాత్రమున దానికి ప్రామాణ్య లోపము రానేరదు. దానిని గ్రహించుట కాత్మజ్ఞానము కావలెనని పెద్దలందురు. అంతవరకు దాని నర్థముచేసికొనుట కర్హతకలుగదు. ఇచ్చట శబ్ద ఆగమ ప్రమాణములను గురించిగల వివిధ వాదములతోడను మనకు అవసరము లేదు. ఆగమ ప్రమాణమొక ముఖ్యప్రమాణమని గమనించిన చాలును.

8. ఆయుర్వేదము అనాదియైనది స్వాభావికమైనదే గాక సమగ్రమైనదనికూడ చెప్పబడినది. ఇందు కాయ చికిత్సశల్య తంత్రము శాలాక్య తంత్రము విషతంత్రము భూతవిద్య కౌమారభృత్యము రసాయనము. వాజీకరణము అను అష్టాంగములు కలవు. సమగ్రమన ఇక పరిశోధనకేమియు సావకాశము లేదనికాదు ఆరోగ్యానారోగ్యము లకు సంబంధించిన మూలసూత్రములన్నియు ఆయుర్వేద మందున్నవని-అభిప్రాయము పరిశోధనకును తర్కమునకును ఎప్పుడును తావుండును. అవి నిరంతరము సాగవలసి నవే. చరక సంహితయందు "వినాతర్కేణయాసిద్ధి" అని బోధింపబడినది. తర్కము లేనిదే సిద్ధికలుగదు. పల్లెవేయుటతో తృప్తినొందక అర్థమును తర్కించి తెలిసికొనవలె

వని దీనిఅర్థము. కాని తర్కమే ఆఖరిమాటకాదు. తర్కజ్ఞానమున కందని విషయములు కూడ కలవనియు "జ్ఞానవతామపి" తెలివిగలవారుకూడ తెలిసికొనవలసిన విషయము లున్నవనియుకూడ ఆ సంహితయందే చెప్పబడినది.

9. యోగముచే చిత్తమలమును, వ్యాకరణముల వాక్యమలమును, వైద్యముచే శారీరకమలమును పోగొట్టుకొనిన నిర్మలుడగు పతంజలి గురువర్యుని ధ్యానముతో చరకసంహిత ప్రారంభమగుచున్నది. పతంజలి విరచిత వ్యాకరణభాష్యము మహాభాష్యమని ప్రసిద్ధికెక్కినది. ఆయన రచించిన అష్టాంగ యోగము యోగులకు మార్గదర్శకమైన ప్రమాణగ్రంథము. ఆయుర్వేదమునకు సంబంధించిన చరకసంహితయు అంతప్రమాణమైన గ్రంథమే; సుశ్రుతసంహితయు అట్టిదే.



దీపిక వెలుగున

ఏ. జె. వాన్ బరోసినిగారు "మగపిల్లవాడో, ఆడపిల్లో మీ యిష్టము" అను పేరుతో ఒకపుస్తకము వ్రాసిరి. అందు ఆయన పరిశోధనావివరములు చాల కలవు. ఆయన కనుగొన్న ప్రకారము : పూర్వముకంటె గత నలుబది సంవత్సరములలోను అమెరికాదేశములో మగపిల్లల పుట్టుక చాల తగ్గినది. 1901 లో 100 గురు ఆడపిల్లలకు 100 గురు మగపిల్లల చొప్పుననుండిరి. ఇపుడు 100 గురు ఆడపిల్లలకు 98 గురు మగపిల్ల లున్నారు. ఈప్రకారమే తగ్గుచు వచ్చుచో అందరు ఆడపిల్లలకు భర్తలు దొరకుట దుర్లభము. పాశ్చాత్య దేశములం దన్నిటిలోను నిట్లేయున్నది. ప్రచురింపబడిన జనన లెక్కలప్రకారము : 20 సంవత్సరములలోపు తల్లులకు పుట్టిన ప్రథమ సంతానము ఎక్కువగా మగపిల్లలు; 20 మొదలు 30 వరకు వయస్సువారలకు గల్గిన ప్రథమ సంతానము ఎక్కువగ ఆడపిల్లలు. ఆపైన మరల ఎక్కువగ మగపిల్లలు.

తండ్రివయస్సునకు తల్లివయస్సు దగ్గరగ నుండినయెడల ముఖ్యముగ ఇద్దరు చిన్నవారై తల్లి 20 లోపున నున్నపుడు, ఎక్కువగ ఆడపిల్లలు కలుగుచున్నారు.

సాధారణముగ అందరు తండ్రులు తల్లులుకూడ మగపిల్లలు కావాలనియే కోరుదురా ఆడపిల్లలు కావలయునని కోరుటకు మానవసంఘము పరిస్థితులలో నెట్టి మార్పులు రావలయునో? ఏమైనను ఎప్పుడు మగపిల్లవాడు పుట్టునో, ఎప్పుడు ఆడ

పిల్ల పుట్టునో తెలిసికొనుటకు శాస్త్రజ్ఞులెంతో శాల్ధములలో కృషి చేయక పోవలేదు. గర్భ మందు పిండమేర్పడుటకు తొలుత తండ్రినుండి వచ్చు పురుషకణమొక్కటియు తల్లి నుండి వచ్చు స్త్రీ కణమొక్కటియు కలసి ఒక్క కణముగ వెలుగుచున్నవి. అప్పటి కప్పుడే ఆ పెరుగునట్టి పిండము మగబిడ్డయగునో ఆడుపిల్లయగునో నిర్ణయింపబడినది. తండ్రియందు ఉత్పత్తియగు పురుషకణములలో, అవన్నియు ఒక్క కణము విభజన వలననే వచ్చినను, ఆ కణమునందలి "క్రోమోజోమ్సు"లో రెండు రకములు కనబడు చున్నవి; ఒకరకము వానిని "x క్రోమోజోమ్సు" అనియు, రెండవరకమును "y క్రోమోజోమ్సు" అనియు పేర్కొనిరి. తల్లి గర్భమందలి స్త్రీ కణము "x క్రోమోజోమ్సు" గల పురుషకణముతో గూడెనేని, పుట్టునది ఆడపిల్లయగుటయు, "y క్రోమోజోమ్సు" గల కణముతో గూడెనేని మగపిల్లవాడగుటయు కనుగొనిరి. అంతటితో మన ప్రశ్నకు తృప్తియగు సమాధానము రాలేదు. ఎప్పుడు ఎందుకు "x-క్రోమోజోమ్సు కణముతో కలియును, ఎప్పుడు y-క్రోమోజోమ్సు కణముతో గలియును? అది అదృష్టమనుటకంటె విజ్ఞాన శాస్త్రజ్ఞుల కింకొక సమాధాన మిప్పటికి గోచరించలేదు.

ఎంతటి బలవత్తరమైన "మైక్రోస్కోపు" నకును గోచరింపనివి దివ్యదృష్టికి కరతలామలకముగ గోచరించును. దివ్యజ్ఞాన సమాజమందలి మహావీరులు ఆవిధానము తెలియజెప్పిరి. గర్భమందు పిండమేర్పడుటకు స్త్రీ పురుషకణముల సంయోగ ముండిన మాత్రమున చాలదు. జన్మింపబోవు జీవునకు చెందియుండిన "శాశ్వతాణువు" యొకటి గలదు. అదియు స్త్రీ పురుష కణములతో గూడిన కాని గర్భోత్పత్తి కానే కాదు. స్త్రీ కణము "x క్రోమోజోమ్సు" తో కలయుటనో "y క్రోమోజోమ్సు" తో కలియుటనో ఈశాశ్వతాణువు నడుపును. దీని కాజ్ఞానము ఎట్లు వచ్చెను? స్థూల పదార్థముతో పిండరూప మేర్పడుటకు పూర్వమె దాని యాకారమంతయు ప్రాణ మయ కోశపదార్థముతో నిర్మితమై యుండును. ఈకోశమును తల్లిగర్భమున చిన్న చిన్న దేవతలే కట్టుదురు. ఒక భవనము నిర్మించుటకు ఇంజనీరు ప్లాను వేసి మేస్త్రికి అందీయగ, వీని చేతిక్రింద జాపీపనివారలు దానిని కట్టునట్లు, కర్మదేవతలు జన్మింప బోవు జీవుని ప్రారబ్ధము నిర్ణయించి దాని కనుకూలముగ ఆజీవు డెట్లు శరీరముతో, స్త్రీగనో, పురుషుడుగనో, సుందరాకారముతోనో, కురూపముతోనో, అంగసౌష్ఠవముతోనో, అంగవైకల్యముతోనో, ప్లాను వేసి వారిక్రింది దేవతల కందింతురు. ఆప్లాను ననుసరించియె ప్రాణమయ కోశమేర్పడు చున్నది. దీనిని బట్టి ఈశరీర మేర్పడుచున్నది. అట్లు జన్మించు జీవుడు మగబిడ్డయో, ఆడుబిడ్డయో అగుచున్నాడు. అని తెలుపుచున్నారు.

వే. శ్రీనివాసరావు.

వృత్తాంతములు

శ్రీ శ్రీ దేవిరోహిత్ మెహతాగార్ల

ఆస్ట్రేలియా పర్యటనము

శ్రీ మెహతా దంపతులు మార్చి 9-వ తేదీని చెన్నపట్టణమునుండి విమాన మార్గమున ఆస్ట్రేలియాకు పయనమయ్యిరి. మార్గమున కొలంబోలోనగల అచ్చటి దివ్యజ్ఞాన సమాజమునా ఆతిథ్యమునొంది ఈ "న్యూక్లియారు యుగములో దివ్యజ్ఞాన సమాజ స్థానము" అను విషయముపై నుపన్యసించిరి. అటనుండి సింగపూర్ మీదుగ ఆస్ట్రేలియా దేశము - పెర్త్ నగరము చేరిరి.

అచ్చటి సభ్యులు స్వాగతమిచ్చిరి. ఆ దేశమున దివ్యజ్ఞానసమాజ లాడ్జిలందేగాక రోటరీక్లబ్బు మొదలగు ఇతర సంస్థలందును రేడియోద్వారాను ప్రసంగముకావించిరి. శ్రీ దేవిగారు తంబూ శ్రుతితో కీర్తనలు పాడుచువచ్చిరి. హిందూమతము, సంగీతము గూర్చికూడ అచ్చట దేశస్థులు వినగోరికగల వారగుటచే, దివ్యజ్ఞానము,—హిందూ మతము, కబీరుదాసునిభక్తి కవిత్వము మొదలగు విషయముల గురించికూడ తా నుపన్య సించుచు వచ్చిరి. ఒక్కొక్కరోజున రోజునకు 5, 6 చోటుల ప్రసంగములు చేయుచు వచ్చిరి.

ఈస్టరు సెలవులలో అడిలెయిడు నగరమున జరిగిన ఆస్ట్రేలియా దేశపు దివ్య జ్ఞానసమాజ శాఖయొక్క వార్షికోత్సవమునకు ఆహ్వానింపబడి ఉభయులు ఆసమావేశ ములో పాల్గొనిరి. ఆవార్షిక సభ యనంతరము మూడురోజులు జరిగిన వేసవి పాఠశాల లో కూడ పాల్గొనిరి. ఆస్ట్రేలియా దేశమున శాకాహారము దొరుకుట దుర్లభము. అడిలెయిడు నగరములో జరిగిన శాకాహార సభలో గూడ ఉపన్యసించిరి.

ఆదేశములో ఎవరికి రు 500 లకు తక్కువ జీతము లేదు. ఖర్చుకూడ అంత ఎక్కువగనే యుండును.

సోదరులు కేశవరపు కామరాజు పంతులుగారు నరసన్నపేట లాడ్జిలో వరుసగ మూడురోజులు గీతాసారము, ఉపనిషజ్ఞానము, పురుషార్థములు గూర్చి యుపన్యసించిరి. ఆమూడురోజులు పూజ (భారతసమాజము — విధానమున) జరిగెను.

పొందూరు, శ్రీకాకుళం లాడ్జిలలో కూడ కామరాజు పంతులుగారు ఉపన్య సించిరి. ఈ కార్యక్రమములు జరుగుటలో నరసన్నపేట లాడ్జి కార్యదర్శి సోదరుడు నరసింహముగారి శ్రద్ధ చెప్పదగినది.



ఆంధ్ర దివ్యజ్ఞాన సమాజ అధ్యయన సప్తాహము

గుడివాడలో ఫెడరేషన్ కార్యాలయమునందు

14–5–58 నుండి 21–5–58 వరకు

దిగువ కార్యక్రమానుసారము ఏర్పాటుచేయబడినది.

ఉదయం : 6 గంటలకు పూజ, (సమిష్టి)

7 గంటలనుండి 9 వరకు బ్రహ్మసూత్ర భాష్యము

శ్రీ లంక నరసింహశాస్త్రిగారిచే

సాయంకాలము 6 గంటలనుండి 7-30 గంటలవరకు ఉపన్యాసములు

ఉపన్యాసకులు

14–5–58 శ్రీ విమలానంద నృసింహభారతిస్వాములవారు
—వేదాంతజిజ్ఞాస.

15–5–58 శ్రీ గోపరాజు సాంబశివరావుగారు M. A.,
—విజ్ఞానదృష్ట్యా మానవజీవితము.

16–5–58 Dr. శ్రీ కంచర మల్లికార్జునరావుగారు M. B. B. S.
—జగత్తు సృష్టి.

17–5–58 Dr. కుమ్మలపల్లి కామేశ్వరరావుగారు M. B., B. S.
—మరణము, అనంతరము.
శ్రీ కెంపరాజు శివరామస్వామిగారు M. A.,
—ప్రాశ్చాత్య సాహిత్యము.

18–5–58 శ్రీ చిన్నకోట మాధవరావుగారు B. A.,
ప్రాశ్చాత్య కవిత్వము.
శ్రీ చెరువు శ్రీనివాసశాస్త్రిగారు M. A. LL. B.
ఆధునిక మన స్తత్వవిచారణ

19–5–58 శ్రీ వై. సత్యానిరావుగారు M. A.,
—మతము, నాగరికతకాధారము.
శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారు
—దివ్యజ్ఞానసమాజ చరిత్ర

20–5–58 శ్రీ కలశపూడి శ్రీశైలంగారు B. A., —వేదాంతవిచారణ
శ్రీ దోచిభట్ల రామకృష్ణశాస్త్రిగారు M. A. P. H. D.
—అదృశ్యసహాయులు.
శ్రీ నందివాడ ఫాలలోచనరావుగారు B. A., B. L.
—దివ్యదృష్టి.

21-5-58	శ్రీ కలగపూడి శ్రీశైలంగారు B. A., —అస్పృశ్య సహోదయులు.	
	శ్రీ మల్లాది నారాయణ దైవజ్ఞశర్మగారు —జ్యోతిషము, వేదాంగము.	
భరతవాక్యము :	శ్రీ శ్రీ శ్రీ పః పః శ్రీ విమలానందనృసింహ భారతీస్వాములవారు	

ఆర్గనైజింగు కార్యదర్శి పర్యటనము

ఏప్రిల్ నెలలో నేనుచూచివచ్చిన స్థలములు—నాదపల్లి, కొత్తపేట, అమలాపురం, డెల్టాగన్నవరం, ధవళేశ్వరం, రాజమండ్రి, గుడివాడ, బందరు, పెడన, నిడదవోలు—ఇందు పెడనలో లాడ్జిలేదు. కాని అక్కడవారికి దివ్యజ్ఞానమునం దాసక్తి గలిగి నన్నాహ్వానించిరి. కర్మ, పునర్జన్మమునుగూర్చి యుపన్యసింపుమనిరి. చాలమంది వచ్చిరి. సభికులు ఉత్సాహముతో వినిరి. ఇక్కడ క్రమేణ యొకశాఖ ఏర్పడగలదు. శ్రీ దంతులూరి కాంతయ్యగారు, శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారును వచ్చి సభను గావించుటలో తోడ్పడిరి.

* * *

తూర్పుగోదావరి జిల్లా డెల్టాశాఖలు—నాదపల్లి, కొత్తపేట, అమలాపురం, డెల్టాగన్నవరమున్ను. ఇక్కడ మంచి సభ్యులున్నారుగాని సభలుజరుగుటలేదు. తరుచు ప్రోత్సహించువారు కావలసినట్లు తోచెడిని. మంచి ఉత్సాహమును చూపినారు. కొత్తపేటలో పూజకూడ చేసినాను. దీనియందు వారందరికి ఎక్కువ ఉత్సాహము చూపినారు శ్రీ దెందులూరి వీరభద్రరావుగారు మంచి పలుకుబడిగలిగిన వారును ఉత్సాహపరులును. వీరు పూనుకొని లాడ్జిని తేజోవంతముగ చేయగలరు.

* * *

రాజమండ్రిలో స్త్రీలశాఖలో నుపన్యసించుచుండగా దానవాయిపేటలో శ్రీ T. B. వెంకట్రావుగారింట సభ ఏర్పాటుగావించి ఉపన్యసించితిని. ఇకమీద వారమున కొకసారి ఇక్కడ సభలు జరిపింపనున్నారు. కొందరు స్త్రీలు, యువకులువచ్చియుండిరి, వీరు మంచి యుత్సాహమును చూపిరి.

* * *

గుడివాడ శాఖలో కొందరు సభ్యులుమాత్రము సమావేశమైరి. ఇక్కడనేను చాలకాలము పనిచేసియే యున్నాను. నాకును అక్కడ వెంకట్రామయ్యగారిని దీని విషయము పూర్తిగా తెలిసినది. ఇటీవల కొందరు నూతన సభ్యులు చేరినారు. దాని పరిసరములేమియు బాగులేవు అల్లరిమూక చేరుచుండును—అక్కడివా రభిమానించు

కాని అక్కడి వాతావరణము మార్పుదలని యూహించెదను. ఈవిషయముకూడ ఆనాటి సభానంతరము చర్చించిరి.

*　　　*　　　*

బందరు శాఖలో కొందరు మంచి శ్రద్ధాభక్తులు గలవారున్నారు. వారమున కొకసారి పూజ సభ జరుగుచున్నవి. నేనిక్కడ రెండు ప్రసంగములు గావించితిని. అందరును తిరిగి నన్ను రావలసినదిగ కోరిరి. ఇది వీరికిగల జిజ్ఞాసను సూచించుచున్నది. తగినవారు అక్కడ కొంత ప్రబోధము గావించిన ఫలముండును. శ్రీ వాసుదేవశాస్త్రి గారు చిరకాలమునుంచి శ్రమపడి పనిచేయుచున్నారు. ఆ లాడ్జి ప్రెసిడెంటు శ్రీ పార్థసారథినాయుడుగారు వారికి అన్నివిధములతోడయి, లాడ్జి కార్యములు సాగించుచున్నారు.

*　　　*　　　*

నిడదవోలులో శ్రీ S. V. S. జోగయ్యపంతులుగారొకరే (కార్యదర్శి) ఉత్సాహము కలిగి పనిచేయుచున్నారు. వీరు కొన్ని సభలు ఏర్పాటుచేసి అక్కడ శాఖను వృద్ధిలోనికి తెచ్చుటకు యత్నించుచున్నారు. వీరికితోడు ఒక నూతనసభ్యుడు నా ప్రసంగానంతరము చేరినాడు. ఇంకను కొందరు చేరతగినవారున్నారు. కొద్దికాలములో లాడ్జి వృద్ధిగాంచ గలదని యాశయము.

కాకరపర్తి సత్యనారాయణ.

—హెచ్చరిక—

ఒక ముఖ్యవిషయము

తుని గ్రామమునకు చేరిన యొకానొకవ్యక్తి కొల్లూరి కామేశ్వరరావుగారను పేరిట తాను సభ్యుడనని తోచునట్లు చేయుచు మన ఫెడరేషను సభ్యులలో చాలమంది పేర్లు తెలిసికొని వారికి తాను దుస్థితిలోనున్నట్లును విరాళములు పంపమనియు కోరుచు ఉత్తరములు వ్రాయుచున్నారు. ఈయనను తునిలాడ్జివారెరుగరు. ఆయన కక్కడ ఊరు పేరు లేదు. ఆలాడ్జివారి సహాయమును పొందనేరడు. ఇదియొక నూతన పద్ధతితో జీవనోపాయము నవలంబించినాడు. ఇతనికిని సమాజమునకు ఎట్టి సంబంధమును లేదు. వారి లేఖలలోని పరిస్థితులెంతవరకు నిజమో ఎవరికిని తెలియదు. కావున సభ్యులెల్లరు గమనింపవలెను. అనేక సంవత్సరములుగ సభ్యునిగ నుండి పనిచేయుచు, ఇప్పుడు ఉద్యోగము చాలించుకొని ఉపకారవేతన మేది లేక రోగగ్రస్తులయి భార్యాతానూ బాధపడుచున్న శ్రీ విశ్వనాథ నరసింహంగారు బందరును ఎరుగుదురు. ఈయన కొంతసహాయము పొంద నర్హుడు. ఈతనికి 66 సంవత్సరములు దాటుచున్నవి. అవశ్యావసరయము. తోచినవారు వీరికి సహాయము చేసినచో మంచి సేవ చేసినవారగుదురని నమ్మెదను.

కా. సత్యనారాయణ.

విరాళములు

1. గుంటూరులాడ్జి సభ్యులు ఈ నెలనుండి నెలకు రు 25 [illegible]న వరుసగా నాల్గు నెలలు.
2. టి. వి. సూర్యనారాయణ గారు, యలమంచిలి. 5-0-0

దివంగతులు

పిఠాపాటి వెంకట సుబ్బయ్యగారు చిన్నవయస్సులోనే దివ్యజ్ఞానసమాజము చేరిరి. డిప్లొమా నెంబరు 17756. నెల్లూరు జిల్లాలోని గుండేమడకల, విజయవాడ లాడ్జిలు ఏర్పరుచుటకు వీరే కారకులు. వీరు అసిస్టెంటు ఇంజనీరుపని చేసి, పెంషను పుచ్చుకొని కొంతకాలము అడయారునందు నుండి సమాజమునకు సేవచేసిరి. వీరు విశాఖపట్టణమున నుండినను అచ్చట లాడ్జిలో చేరి శ్రద్ధతో పనిచేసి, చేయించువారు. ఎంతటి కష్టము వచ్చినను అది యే మేలుకొరకు వచ్చినది? అని దృష్టియేగాని దిగాలు పడుట యెరుగరు.

యర్రా సుబ్రహ్మణ్యంగారు (డిప్లొమా 42431) ఇటీవలనే అనకాపల్లి లాడ్జిలో చేరినను సమాజమందు ఎక్కువ శ్రద్ధాభిమానము చూపుచుండిరి. వీరు తుమ్మపాల పంచదార ఫ్యాక్టరీలో పనిచేయుచుండిరి వీరుచేయు పనిలోనే మంచిసభ్యుని లక్షణములు కనబడుచుండెడివి. ఈయన వలన అనకాపల్లి లాడ్జి కెక్కువ సేవ కలుగునను ఆశ యుండెడిది కాని ఈయన అకాలమృత్యువునోట బడిరి. ఈయన చనిపోవునప్పటికి వయస్సు 30 మాత్రము.

ఈలోకము విడిచివెళ్ళిన వారికి శాశ్వత బ్రహ్మలోకము కలుగుగాక యని ప్రార్థించుచు వారివారి కుటుంబముల వారికి మా సానుభూతి తెల్పుచున్నాము.

రాయలసీమ థియసాఫికల్ ఫెడరేషను వార్తలు

హైదరాబాదులాడ్జి 75వ వార్షికోత్సవము 31-3-58 నుండి 6-4-58 తేదివరకు జరుపబడెను. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారగు శ్రీ భీమసేనసాచార్ గారు ఈ కార్యక్రమమునకు 31-3-58 తేదీన ప్రారంభోత్సవము గావించిరి. ప్రతిదినమును ఆనాటి నుండి 6-4-58 వరకు దివ్యజ్ఞానమును గురించి సాయంకాలమందు ఉపన్యాసములు ఇవ్వబడెను. 4-4-58 తేదీన ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తియగు శ్రీ ఎ. రంగనాథంశెట్టిగారు స్వర్గీయ అరుండేల్, జినరాజదాసగారి చిత్రపటముల హైదరాబాదు లాడ్జిలో ఆవిష్కరించిరి.

కర్నాటక ఫెడరేషన్ ఉపన్యాసకులైన శ్రీ గుడి సూర్యనారాయణపండితులు చిత్తూరు తిరుపతిలాడ్జీలను సందర్శించి దివ్యజ్ఞాన ప్రబోధమును గావించిరి. సోదరులు

పులిపాటి వెంకటసుబ్బయ్య, పాల్యం రామనాథశాస్త్రి గారు ఆర్లగడ్డలో జరిగిన శ్రీ శంకర జయంతి సప్తాహ కార్యక్రమములో పాల్గొని దివ్యజ్ఞానమును గురించి ఉపన్యసించిరి.

30-4-58 నుండి 3-5-58 తేదీలలో బెజవాడ వాస్తవ్యులగు సో॥ శ్రీ దిగవల్లి శేషగిరిరావుగారును, సో॥ పులిపాటి వెంకటసుబ్బయ్యగారునూ కర్నూలు, నంద్యాల, కోవెలకుంట్ల లాడ్జీలను సందర్శించి ఉపన్యాసముల నొసంగిరి.

అధ్యయనశిబిరము : కోవెలకుంట్ల

కోవెలకుంట్లలో దివ్యజ్ఞాన అధ్యయన శిబిరము 5-5-58 నుండి 8-5-58 వరకు ఏర్పాటుచేయబడెను. స్టడీషిప్ కోర్సెస్ సెట్లో 5 అధ్యాయములునూ ప్రాక్టికల్ అకల్టిజమ్ (పూర్తి) అధ్యయనము కావింపబడెను. సోదరులు M. క్రిష్ణమాచార్యులు గారు, పోపూరి వెంకటకామేశ్వరరావుగారునూ అధ్యాపకులుగా శిబిరమును నిర్వహించిరి. ఉదయ కార్యక్రమములు భారతి సమాజపూజతో ఆరంభింపబడుచుండెను. ప్రతిదినము సాయంత్రము పట్టణవాసుల నిమిత్తము శిబిరమునకు ఏతెంచిన సభ్యులచే బహిరంగోపన్యాసములు జరుపబడుచుండెను. శిబిరమునకు ప్రతిదినము దాదాపు 35 గురు హాజరగుచుండిరి. వారిలో 18 మంది ఇతరగ్రామ వాసులు.

సర్కార్సు ఫెడరేషను కార్యస్థానము

ప్రకటనలు

దివ్యజ్ఞానసమాజ పరీక్షలు : డిసెంబరు 7-వ తేది ఆదివారము మధ్యాహ్నము 2 గంటలనుండి 5 గంటల వరకు.

ఏయే పట్టణములందు జరుగునదియూ అక్టోబరు నెల పత్రికలో తెలియజేయబడును.

దీనినిగురించి తెలుసుకొనగోరువారలు సర్కార్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ. కా. సత్యనారాయణ గారికి, తెనుకు, వ్రాసి తెలుసుకొనవచ్చును.

2

ఫెడరేషను — కౌంసిలు సాధారణ సమావేశము జూను 15వ తేది ఆదివారం గుడివాడ కార్యాలయము నందు మధ్యాహ్నము 2-30 గంటల నుండి జరుగును. సభ్యులెల్లరు దయచేయ ప్రార్థితులు. కౌంసిలు మెంబర్లుకాని సమాజసభ్యులు వచ్చినను రావచ్చును గాని అందు వారు పాల్గొనరాదు.

ఆసభలో ఏవిషయము నైన ప్రతిపాదన చేయదలచుకొనిన సభ్యులు ఆవిషయమును 7వ తేది లోపున ఫెడరేషను కార్యదర్శికి, తెనుకు తెలియపరచవలెను.

వే. శ్రీనివాసరావు,
(కార్యదర్శి.)

ఆధ్యాత్మిక విషయములను సులభముగ బోధించు మంచి పుస్తకములు

1.	[illegible]	2-75
2.	[illegible]	1-50
3.	[illegible]	1-50
4.	[illegible] (Text Book of Theosophy) [illegible]	1-00
5.	[illegible]	2-00
6.	[illegible]	2-63
7.	[illegible] (Path of Discipleship) [illegible]	1-50
8.	[illegible] (Inner Government of the world)	1-00
9.	[illegible]	1-00
10.	[illegible]	0-50

[illegible]

[illegible]	3-00
[illegible]	1-00
[illegible]	1-00
[illegible]	1-00
[illegible]	0-38
[illegible]	0-12
[illegible]	0-12
[illegible]	1-00

[illegible]

Printed by [illegible] Appaiah Sastry, at Welcome Press Private Ltd., Guntur. Edited and Published for the Andhra Circars Theosophical Federation by Dr. C. Hanumanhat Rao, at Guntur.

బొబ్బిలి యుద్ధచరిత్రము

వత్సవాయ రాయజగపతివర్మ

విరచితము



ఆంధ్రసారస్వతనికేతనమువారిచేఁ

ప్రకటితము.

రాజమహేంద్రవరము

శ్రీమనోరమా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1916.

అంకితము

స్వార్థత్యాగులును, పరోపకారపారీణులును, పూజనీయులు నగు నాజనకులు శ్రీరాజా వత్సవాయ నారాయణజగపతిరాజుబావాజీ గారికిని, సాధ్వీమణియు, మహాలక్ష్మీసమానురాలును నగు కీర్తిశేషురాలైన నాజనని శ్రీబుచ్చిసీతయ్యాంబాదేవిగారికిని నేనీగ్రంథమును భక్తితో సమర్పించుచున్నాను.

రాయజగపతివర్మ.

గ్రంథకర్త.

పీఠిక

నాకు నాటకములు చదువుటయనిన, జూచుటయనిన, నిష్టము తక్కువ. ఆకారణమున నే నిదివఱకు బొబ్బిలినాటకముల నెపుడును సాంతముగఁ జూడనే లేదు. ఈనడుమ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారిచే రచియింపఁబడిన బొబ్బిలినాటకమును జూచితిని. వారి గ్రంథములు చదువుట యనిన నాకు చాలప్రీతి యగుటచే గ్రంథమును సాంతముగఁ జదివితిని. అందు శ్రీశాస్త్రిగారు వెలమపక్షావలంబకులై విజయనగరప్రభువు లగువిజయరామరాజుగారి నెంతో దూషించినటుల గాన్పించినది. పిమ్మట బొబ్బిలినాటకముల నన్నింటిని జదివితిని. అన్నియుఁ జరిత్రవిరుద్ధముగ నున్నటులఁ దోఁచి "బొబ్బిలిముట్టడి" యొక్క యథార్థమైనచరిత్రమును ప్రకటింపవలెనని యీగ్రంథమును వ్రాసితిని శ్రీవేంకటరాయశాస్త్రిగారివంటి పండితకవులు, పూజ్యులు, తమ గ్రంథములయం దిటుల వ్రాయుట చాల యన్యాయముగ గాన్పించినది. శ్రీశాస్త్రిగా రిపు డయినను యథార్థ మయినయీచరిత్రమును చిత్తగించి తమ నాటకమును దిద్దుకొననిచో వారి వ్రాతలయందలిపక్షపాతము నాంధ్రలోకము గ్రహింపక పోదు !

మన నాటకగ్రంథకర్త* లెవరి చిత్తమువచ్చినటుల వారు వ్రాసి, వెలమవీరులను పొగడి, క్షత్రియవీరు డగువిజయరాముని దూషించి, ప్రజలను భ్రమపెట్టుటవలన లాభము లే దని తెలిసికొందురు గాక !

నా కీగ్రంథరచనలో సహాయకారు లైనయీక్రింది గ్రంథకర్త
లకు నే నెంతయుఁ గృతజ్ఞుఁడ నై యున్నాను.

(1) Orme's Histary of Indostan.
(2) Madras Manual of the Administration by
Dr. Macleanc

(౩) ఫ్రాసపాటివారికైఫీదు.
(4) రంగారాయచరిత్రము.

(5) Bobbily Zamindary by the present Maharaja.

నాగ్రంథమునందును భ్రమప్రమాదజనితము లైన దోషము
లుండునెడల, విమర్శకులు సకారణముగఁ దెలిపినచో, ద్వితీయముద్ర
ణమునందు సవరించెదను.

గ్రంథకర్త.

బొబ్బిలిమట్టిడిచరిత్రము

———:(o):———

బొబ్బిలివిజయనగరసంస్థానములు.

ఆంధ్రదేశమునందు త్తరసర్కారు లని వ్యవహరింపఁబడుచున్న నైదుజిల్లాలలో నొకటియగు విశాఖపట్టణ మండలములోని బొబ్బిలి విజయనగర సంస్థానములు క్రీ॥ శ॥ 1652 వ సంవత్సరమున సంపాదింపఁబడినవి. ఈ రెండు సంస్థానములును యేర్పడక పూర్వమే క్రీ॥ శ॥ 1570—75 సంవత్సరముల నడుమనే, వత్సవాయువారను క్షత్రియుల పెద్దాపురసంస్థానము, గోదావరీమండలములో నేర్పడుటచేత, నీసంస్థానము లేర్పడుసరికి పెద్దాపురసంస్థానము, మహోన్నత దశయందుండెను. ఆకారణమున విజయనగరం, బొబ్బిలి సంస్థానములు గోదావరీమండలములోనికి వ్యాపించుటకు వీలు లేక పోయెను. విజయనగర సంస్థానమును శ్రీ పూసపాటి మాధవవర్మగారును, బొబ్బిలిసంస్థానమును శ్రీరావు పెద్దరాయుడు దొరవారును, శ్రీకాకుళం నవాబగు షేరుమహమ్మదుఖానువలన సంపాదించిరి. వీరిరువురును సంస్థానములు సంపాదించుసరికే వైరులైయుండిరి.

వైశాల్యమునందును, యాదాయమునందును, జనసంఖ్యయందును బొబ్బిలిరాజ్యము విజయనగరరాజ్యముకంటె మిక్కిలి చిన్నదని చెప్పవచ్చును. అంతియగాక బొబ్బిలివారు విజయనగరపువారికి పన్ను గట్టుచుండెడివా రనుప్రతీతి కలదు. బొబ్బిలిరాజ్యమును వెలమసోదరులును విజయనగరరాజ్యమును క్షత్రియవీరులును పరిపాలించుచున్నారు. బొబ్బిలిసంస్థాన మంతయు యరణ్యమయము. విజయనగరసంస్థానమందును యరణ్యము కలదు గాని బొబ్బిలిని బట్టిచూచు నెడల విజయనగర

మరణ్యమయి యనుటకు వీలులేదు. శీతోష్ణస్థితియందు కూడ రెండు సంస్థానములకు చాల భేదము కలదు.

దిట్టమయిన యరణ్యముతో నిండియుండి బొబ్బిలిమన్యపుజ్వర మని లోకప్రసిద్ధిగాంచిన బొబ్బిలిరాజ్యము నేలు ప్రభువులు తమరాజ్యము శత్రువులకు దుర్భేద్యమని తలంచుచుండెడి వారు. బొబ్బిలిరాజ్యమునందలి ప్రజలలో చాలమంది యాటవికులును, మోటుమనుష్యులును నగుకోయ మున్నగుజాతులకుఁ జెందినవారు. వెలమవీరులును కొంతమంది లేకపోలేదు. విజయనగరరాజ్యమన్నన్నో క్షత్రియవీరుల కునికపట్టయి యుండెడిది.

మన హిందూదేశమంతయు చిరకాలమునుండి వ్యవసాయదారుల నిత్యకృషివలననే సజీవమై యున్నది. భూమిదున్ని, యేదో సస్యము పండించి, రాజుకు తగినశిస్తు యిచ్చిననే తప్ప రాజున కితరాదాయము లేదనియే చెప్పవలెను. వాణిజ్యము, పరిశ్రమలు నశించియుంట రాజుకు జీవనాధారము వ్యవసాయదారులే యని చెప్పక తీరదు. ఇట్టి వ్యవసాయదారుల కుపకరించు కొండకాలువలు మున్నగుజలాధారములు బొబ్బిలిరాజ్యముగుండ విజయనగర సంస్థానముకు వచ్చుచుండెడివి. అట్లు వచ్చుచుండెడి జలాధారములను బొబ్బిలి రైతులు నిరోధించి విజయనగరరాజ్యపు వ్యవసాయదారులకు నష్టము కలిగించుచు వచ్చుటచేత విజయనగరసంస్థానపుటాదాయము క్రమముగ వసూలయ్యెడిది కాదు. బొబ్బిలిరాజయినను తనకాపుల నెపుడును మందలించి నట్లుగా గాన్పింపదు. ఇందులకుఁ గారణము వారికున్న పూర్వవైరమే కావచ్చును. తమరాజ్యమునకు బొబ్బిలి రైతులమూలమున తగిన యాదాయము రాకపోవుటచేతను, పూర్వపువైరముచేతను విజయనగరపు రాజులుకూడ బొబ్బిలివారిని ద్వేషించుచు వచ్చిరి.

సంస్థానము లేర్పడినది లగాయతు నుమారొకశతాబ్దము వఱకును

గడచెను. ఇంతలో ఫ్రెంచిదొరతనమువారు క్రమముగ నుత్తరసర్కారులలో ప్రవేశము గలిగించుకొనుటకు యత్నించుచుండిరి. ఉత్తరసర్కారులలో శిస్తుకస్తులు క్రమముగ వసూలగుట లేదనియు రాజులన్యోన్యము ద్వేషపూరితులై యుండిరనియు హైద్రాబాదునవాబుగారి దివానమునకు దెలియవచ్చెను. అప్పుడు ఉత్తరసర్కారులలోని జమీందారు లెల్లరు హైద్రాబాదునవాబుగారికి కప్పము గట్టుచుండిరి. ఆకారణమున నవాబుగారు, తమతో మైత్రి సంపాదించుకొనుచున్న ఫ్రెంచివారి సేనానియగుబుస్సీదొరను, తమసర్దారగు హైదరుజంగుబహద్దరుగారితో గూడ నుత్తరసర్కారులకు బంపించిరి. బుస్సీదొర క్రీ॥శ॥ 1756 వ సంవత్సరము నవంబరునెల 16 వ తేదీని హైద్రాబాదులో బయలుదేరి రాజమహేంద్రవరము వచ్చెను. రాజమహేంద్రవరమును మకాముగ నేర్పఱచుకొని యుత్తరసర్కారులలోని జమీందారులందరకని తమ్ము కలుసుకొనవలసినదని తాఖీదుల నంపెను. జమీందారులందఱును వచ్చిరి గాని బొబ్బిలిజమీందారు రంగారావుగారు రాలేదు. తమ బొబ్బిలిజమీందారీ యరణ్యమయమగుట చేత తమ్మెవ్వరును జయింపజాలరను భ్రమయో, తమ వెలమకులమునకు లోటుగ ఫ్రెంచిసేనానివద్దకు తా మెందుకు వెళ్లవలెనను స్వాతిశయమో యిందులకు గారణమై యుండవలెను. నవాబుయొక్క ప్రతినిధిగవచ్చిన తన సెలవుప్రకారము బొబ్బిలిరంగారావుగారు రాలేదని బుస్సీకి కోపమువచ్చుట సహజము. రాజులందఱితోబాటు శ్రీవిజయనగరంపూసపాటి విజయరామరాజుగారు కూడ వచ్చుటచేత తనవిరోధి యగురంగారావుగారిమీద కొండెములు చెప్పి యుండవచ్చును ! ఏమైనను తప్పు రంగారావుగారిది కాని విజయరామరాజుగారిది కాదు. విరోధిని సాధించుటకు విరోధి యత్నింపక మానునా ?

బుస్సీదొర తనపనిచూచుకొని విజయనగరము వెళ్లెను. అచ్చట బొబ్బిలివారు చేయుచున్న యల్లరులను విని (విజయరామరాజుగారి

పోత్సాహము చేతనే కావచ్చును) బొబ్బిలిజమీందారు రంగారావు గారికిటుల వర్తమానించెను. "వెంటనే మీరు బొబ్బిలి రాజ్యమును విడిచిపెట్టవలెను. ఈరాజధానిలో మీచిత్తము వచ్చిన యింకొకచోట బొబ్బిలికంటె యధికవైశాల్యమును, మూల్యమునుగల రాజ్యము మీకీయఁబడును" అను వర్తమానము రంగారావుగారికి చేరినది. తమ పితృపితామహాగతమైన రాజ్యము విడుచుట యథార్థమునకు చాల కష్టము గనుక రంగారావుగారిందులకు యంగీకరింపలేదు. ఇంతలో బొబ్బిలి కావలనున్న కొన్ని ప్రదేశములలో యల్లరు లధికముగ నుండుటచేత, బుస్సీదొర తనసిపాయీల నచటికి పంపుటకునిశ్చయించుకొనెను. అచ్చటికి బొబ్బిలిరాజ్యముగుండ వెళ్ళుట సులభమగుటచేత బొబ్బిలిజమీందారుయొక్క యనుమతి తీసుకొని బొబ్బిలి రాజ్యము గుండ తనసిపాయీలను పంపించెను. బుస్సీదొర పంపిన సిపాయీలలో 30 మంది సిపాయీలు చంపఁబడియు, చాలమంది దెబ్బలుతినియు, తిరిగివచ్చి బొబ్బిలివారు తమ్మెదిరించి బాధించిరని బుస్సీదొరకు తెలిపిరి. ఈపని విజయరామరాజుగారే చేయించి బొబ్బిలిరంగారావుగారి మీది విరోధమును బలపఱచి రనుకొనుటకు వీలులేదు. సిపాయీలు బొబ్బిలిరాజ్యముగుండ వెళ్ళినపుడు కొంతదూరము వెళ్ళినతరువాత జరిగిన యీదుండగమును విజయరామరాజు చేయించె ననుట న్యాయ విరుద్ధము. సిపాయీలు తమ్ము బొబ్బిలివారు హింసపెట్టిరని తెలిపిన తోడనే బుస్సీదొరయొక్క కోపము ద్విగుణీతమాయెను. ఆకారణమున బుస్సీదొర బొబ్బిలిని రూపుమాపవలెనని పూనుకొనెను. విజయరామరాజుగారి తోడ్పాటుతో బొబ్బిలిమీదికి బుస్సీదొర, హైదరు జంగు సాహేబుగారు, తమపరివారమును తీసుకొని వెళ్ళిరి.

——

బొబ్బిలిముట్టడిచరిత్రము.

ముట్టడి.

క్రీ॥ శ॥ 1757 వ సంవత్సరము జనవరినెల 24 వ తేదీనిప్రాతః కాలమున ముట్టడి యారంభమైనది. వేయిమంది వెలమవీరులును నాలుగువేలమంది యితరసైనికులును బొబ్బిలి కోటలోనుండి యెదిరించిరి. పదకొండువేలకు సుమారుగా ఫ్రెంచివారియొక్కయు, విజయనగరపువారియొక్కయు సైన్యముకలదు. క్షత్రియవీరులు చాలమంది విజయనగరపు వారివైపుగలరు. విజయనగరపుసైన్యమును విజయరామరాజుగారే స్వయముగ సైన్యాధిపతులైనడపిరి. బొబ్బిలివారివైపున జమీందారు రంగారావుగారును, వారిసోదరులు వెంగళరావుగారును సైన్యాధిపతులైనటుల గాన్పించుచున్నది. వెలమవీరులు తమశక్తిసామర్థ్యములన్నియు గన్పఱచి మిగుల పట్టుదలతో శత్రుభయంకరముగ నెనిమిదిగంటలు పోరిన పిదప ధైర్యమును విడువవలసివచ్చెను. కోటవెలుపలనుండి పోరుట, కోటలోనుండిపోరుటకంటె జాలకష్టమయినను వెలమవీరులు, అందుముఖ్యముగ బొబ్బిలిజమీందారు సోదరుఁడు వెంగళరావు, మిక్కిలి నేర్పుతో, సాహసముతో పోరెనని చెప్పక తీరదు. భరతపూరు కోటలోని జాటులను జాతివారితో ఆంగ్లేయులు కొన్నిమాసములు పోరినగాని కోట స్వాధీనము కాలేదనిన జాటుల పౌరుష విక్రమాదులెటుల వెల్లడియగుచున్నవో, బొబ్బిలికోటలోని వెలమవీరులు లెక్కకు చాలతక్కువయున్నను కొన్నిగంటలయినను క్షత్రియసోదరులతో ఫ్రెంచిసైన్యముతో బోరుటవలన వెలమవీరుల పౌరుష విక్రమాదులే వెల్లడియగుచున్నవి. ధైర్యము చెడినపిదప తమస్త్రీల మానసమును కాపాడ యత్నించుట యేగదా వీరులధర్మము! రంగారావుగారు తమవారిలో ముఖ్యులనందరి నొకచోటజేర్చి, తమ కోటకు దురవస్థ తటస్థింపకమానదని తెలిపి, కోటలోని జనానాను

రూపుమాపవలెనని యాజ్ఞాపించిరి. తదాజ్ఞానుసారము స్త్రీలనందరిని పొడిచియు, మంటఁగలిపియు ననేకవిధముల రూపుమాపిరి. ఇట్టిదురవస్థయే, పెద్దాపురసంస్థానమును మహమ్మదీయులు క్రీ॥ శ॥ 1734 వ. సంవత్సరములో స్వాధీనము చేసుకొనినపుడు పెద్దాపుర మహారాజకుటుంబమునకును తటస్థించినది. ఆహా! విధివిధానము నెవరు తప్పించగలరు!!

స్త్రీలందరును నశించినపిదప కూడ సూర్యాస్తమయమగువఱకును ముట్టడి జరుగుచునే యుండెను. భానుడస్తమించు వేళకు బొబ్బిలికోట శత్రువులపాలయ్యెను. రంగారావుగారి కొమారుఁడగు చినరంగారావుగారును నలువురు యితరులు మాత్రము సజీవులైయుండి శత్రువులపాలైరి. ఈబాలుని రాజాముననున్న మేనమామవద్దకు శత్రువులు సురక్షితముగఁ జేర్చిరి. విజయరామరాజే దుర్మార్గుఁడయినను శత్రురాజు పుత్రునిసురక్షితముగ నుంచుననుటకల్ల. అతను సన్మార్గుఁడగుటచేతనే చినరంగారావు బొబ్బిలి జమీందారగుటకు కొంతకాలమునకైన వీలుకల్గెను. మొత్తముమీద ముట్టడిలో వెంగళరావు గారు తమపౌరుషమును వేనోళ్ళ జాటిరి. చివరకు దారుణమైన గాయములకు లోనై, క్రీ॥ శ॥ 1765 వ సంవత్సరమున గీర్తిశేషులైనటుల దెలియు చున్నది.

విజయరామరాజుగారిని

దొంగతనముగ చంపుట.

కోటశత్రువుల స్వాధీనమయినరోజు రాత్రి బొబ్బిలివారి నలువురుభటులు, కోటలో మారుమూలదాగియుండి, యర్ధరాత్రివేళ, విజయరామరాజుగారి, మనుష్యులవలెనే మాట్లాడుకొనుచు, ఆపాడయిపోయిన కోటగోడలను దాటి యీవలకు వచ్చి, విజయరామరాజుగారి

...కోటాముకు సమీపమున దాగియుండిరి. ముట్టడియందు జయభేరీని ...మ్రోగించినను విజయరామ ప్రభృతులందరును, కోటయావలనే తమ ...డా మోలునుకామంలోనేయుండిరి. క్రమముగ రెండురాత్రులుగడచి ...యెను. మూడవనాఁడురాత్రియీ దాగియున్నవారిలో యిరువురను ...జయరామరాజుగారి భటులు కనిపెట్టి ప్రశ్నించినపుడు, తాము రాజు ...గారి భటులమని మోసపుచ్చిరి. ఆ డేరానుకాయుచున్న వారును యుపే ...క్షతోనుండిరి. సమయము దొరకినదికదాయని చెప్పి గుడారముయొక్క వెనుక వైపునుండి యీదాగియున్నభటులలో యిరువురు భూమిమీద ...పాకుచు సందుగుండ గుడారములో బ్రవేసించిరి. మిగిలినయిరువురును గుడారముయావలనే యుండిరి. గుడారమునందు ప్రవేసించిన యీయి రువురు తమ యూపిరిని బిగబెట్టి నెమ్మదిగ రాజుపాన్పువద్దకు వెళ్లి, గాఢనిద్రయందు నిమగ్నుడైయున్న విజయరామరాజుగారి గుండె మీద "గబగబ" ముప్పది రెండుపోట్లు పొడిచిరి. రాజుచనిపోయెను గదాయను సంతోషముచేత "ఇటు చూడుడు! మేము సంతుష్టినొందితిమి" యనుచు కేకలు వేసిరట! ఆకేకలువిని రాజుగారి భటులువచ్చి యీభటులను చిత్రవధగావించిరి. ఆపోట్లుపొడిచినవారిలో యొకఁడు బొబ్బిలి సర్దారుతాండ్ర పాపయ్యయని చెప్పుచున్నారుగాని పాపయ్య యుద్ధసమయమునకు రాజాముకోటలో యున్నాడని చెప్పుటచేతను, యుద్ధమయిన పిదప కోటలోదాగియున్న నలుగురిలో యిరువురు యీ మోసము చేసిరని చెప్పుటచేతను, పాపయ్య యందిటీవవలివారిచే యీ దోషారోపణ చేయబడినదేమో యని తోచుచున్నది. ఒకవేళ పాపయ్యయే యీదౌష్ట్యమును చేసినయెడల ఇందుఘనతయేమియు లేదు, గాఢ నిద్రయందున్న వారినిచంపుటకు వీరులును, శూరులును, నవసరము లేదని యెరుంగనగును. పాపయ్యవంటి వెలమ వీరుల సర్దారు యిట్టి దుష్టకార్యమునకు వడిగట్టునను కొనగూడదు. అంతియగాక

విజయరామరాజు గారిని 32 పోట్లుపొడచినారనుటలో యథార్థము న్నటుల గాన్పింపదు. విజయరాజరాజుగా రాజానుబాహులు. స్థూల శరీరముగల బలవంతులు. అట్టి పురుషసింహమును గాఢ నిద్రయందు పొడుచునపుడు ఆభటులుచాల „ కంగారు " పడియుందురు. ఆయన దేహమును పరిశీలించిన వారికి 32గాయములు గాన్పించినటుల చెప్పు చున్నారు. ఇంతవఱకు యథార్థమో తెలియదు. ఆయననిటుల చంపి న భటులు శూరులని గాని వీరులనిగాని తలచినచో యీభూమండల మున నరవధగావించు హంతకులందరు శూరులని యె భావింపవలసియుం డును. విజయరామరాజుగారు కీర్తిశేషులైన పిదప బొబ్బిలి రాజ్యము ను కొంతకాలము విజయనగరప్రభువులు పాలించినటులను పిమ్మట కొంతకాలమునకు హైద్రాబాదు నవాబుగారు బొబ్బిలి రాజ్యమును తద్వంశీయుల కిచ్చినటులను తెలియుచున్నది.